A అడల్ట్స్ ఓన్లీ కథ!

# అమ్మాయి మనసు!

కట్నేని వెంకట కృష్ణారావు

''అబ్బ వెన్నెల్లో విరిసిన ల్లెపూవులా ఉన్నావు తెలుసా'' తన్మయం ఆమెను అక్కున చేర్చుకుంటూ అన్నా ప గోపాలం.

మోహనంగా నవ్వింది సత్య క్షణ క్షణానికీ బరువవుతున్న నె ర్పలను అతికష్టం మీద అరమ ంత లుగా తెరుస్తూ. అవును కొత్త ల్లి కూతురు మరి.

పెళ్ళయిన తర్వాత వారం వరకూ ము హూర్తం కుదరలే దని పురోహితులవారు నక్షత్రకుడిలా అడ్డాడు. ఆ వారం రోజుల విరహం తర్వాత ఈరోజే దంపతుల శోభనం.


''ఏయ్. వెన్నెల చల్లదనం కురిపిస్తుం మల్లెలు శరీ రాన్ని తేలికబరుస్తాయి. మనసును రంజిం వేస్తాయి. మరి ఈ వెన్నెల్లో, విరిసిన ఈ పుష్పం ఏ ఏదో వేడివి, శరీరంలో అగ్నిని రగిలింపజేస్తోం ఏమిటే వింత'' గుసగుసలాడాడు గోపాల

''ఏమో బాబూ! నాకూ అంతే ఏదోలా ఉంది'' మునుసిగ్గులు జాల్వారుతూండగా పెదవులు కదిలించింది సత్య. గులాబీ రేకుల మధ్య ముత్యాలు తళుక్కుమ న్నాయి.

''అందుకే అమృతం తాగి కాస్త చల్లబడదాం'' అధరాలు అందుకున్న ప గోపాలం. గాలివానలో లతలా అల్లాడిపో ంది సత్య ఒక్క క్షణం. ఆ తర్వాత ఏదో ఏదో తన్మ త్వం, ఏదో ఏదో మకరందం తరంగాలుగా ఉప్పొం గుతున్నాయి. ఇద్దరి శరీరాలలో మత్తు మత్తుగా మాటలు తేనే వూట లుగా జారుతున్నాయి. క్షణాలు నిమిషాలుగా రూపుదిద్దుకుంటు న్నాయి.

ఎక్కడెక్కడో కంపనలు ప్రకం పనలు కల్గుతున్నాయి. కోరిక ఆజ్యం పోసిన జ్వాలలా ఎగసి పడుతోంది. బరువైన శరీరాల నుంచి దుస్తులు కుబుసాల్లా జారి పోయాయి. శరీరాలు పెనవేసు కుంటున్నాయి.

మరోగంట తర్వాత ఆ ఉత్తేజం ఏదో కొత్త సంతృప్తిని రుచి చూపిస్తూ విశ్రాంతినిచ్చింది. అం రకూ ఎరుగని అనుభూతి అది. ఈ సర త్త సమాగమ అనుభవం



తెరలు తెరలుగా మెదడులో తియ్య తియ్యగా గుర్తులు ముద్రించుకుంటున్నది.

''అసలు పెళ్ళి చూపుల్లో నిన్ను చూడగానే ఎందుకు వెంటనే ఓ.కె చేశానో తెలుసా?'' చెవిలో రహస్యం చెప్తున్నట్టుగా అన్నాడు గోపాలం.

''ఎందుకో'' పెదవిని నొక్కిపెట్టి క్రీగంట అతన్ని చూస్తూ అడిగింది సత్య. గొంతులో ఆ తీయని మత్తు ఇంకా ధ్వని స్తూనే ఉంది.

''అబ్బ! నువ్వు మరీ ముద్దొచ్చేస్తు న్నావు సుమా'' జవాబు చెప్పకుండా మళ్ళీ ఆమెను అల్లుకుపోవాలని ప్రయత్నించాడు గోపాలం.

''అబ్బ కాస్త ఆగండీ'' హొయలొలికించింది సత్య.

''ఆగలేనే మరి'' మూతి ముడిచాడతను ముద్దుగా.

''మరేం ఫర్వాలేదు. ఇక వందల వేల రాత్రులన్నీ మన స్వంతమేకదా! అందుకే కొద్దిసేపు కలిసి మాట్లాడుకుందాం. మనసులు విప్పు కుందాం'' అంది సత్య సున్ని తంగా అతని కౌగిలి నుంచి విడివడి కొద్దిగా దూరం జరుగుతూ.

అయిష్టం గానే తల ఊపాడు గోపాలం. కొత్తపెళ్ళాం మొదటి కోరిక తోసిపుచ్చే ధైర్యం ఏ మగాడి

కుంటుంది?

''ఇక ఇప్పుడు చెప్పండి. నాకు తెలిసింది ... వెన్నో పెళ్ళి చూపులకు వెళ్ళారని. ఎన్నో మంచి మం... పెళ్ళి సంబంధాలు మీకొచ్చాయని. మరి మీరు నన్నే ...ందుకు ఏరి కోరి పెళ్ళి చేసుకున్నారు? అదీ కట్న కాన... ల విషయంలో సర్దుకుపోయి కూడా''


''అబ్బో అదో పెద్ద కథ'' ప్రారంభించాడు ...పాలం. ''డిగ్రీ అయ్యాక మూడేళ్ళ సుదీర్ఘమైన వేట ...ర్వాత నాకుద్యోగం వచ్చింది. ఇకనేం? పెళ్ళిళ్ళ పేరం...లు మూగిపోయారు మా ఇంటి చుట్టూ. అప్పు... నా భార్య ఇలా ఉండాలి అని ఓ ఊహాచిత్రం తయారు ...కు న్నాను. సైన్స్ గ్రాడ్యుయేట్‌నే అయినా, తెలుగు సాహిత్యం.. అందులోనూ ప్రబంధాలంటే అవి... ఇష్టం నాకు. అందుకే నా భార్య అల్లసాని పెద్దనగారి ...రూధినిలా, బాపూగారి బొమ్మలా ఉండాలని దృఢ నిశ్చయ... చేసేసుకు న్నాను. బాపూగారి బొమ్మ నీకు తెలుసు, అం...తే పెద్దన గారి వరూధిని ఎలా ఉంటుందో తెలుసా? ప్ర...రుని చూచిన వరూధిని వర్ణన వింటూంటేనే రసిక... మనసు ఆనంద డోలికల్లో తేలియాడుతుంట...ది. అలాంటి అందగత్తె పొందుకోసం మనసు కల... కంటుంది.

ఓహ్! ఏమి అందం వరూధినిది. ఆమె శ...ం మెరుపు వంటిది. కన్నులో పద్మాలు! తుమ్మెద... దండును పోలిన శిరోజాలట ఆమెవి. చంద్రబి...బాన్ని పోలిన ముఖమట. చక్రవాకముల వంటి ...న ములు. లోతైన నాభి. అసలు ఆమె దేవతా స్త్రీ ...లో మిన్న అంటాడు పెద్దన. ప్రవరుని చూచి లేచి... వరూధిని వర్ణన వింటూంటేనే మగాళ్ళ మనసు చలించిపోతుంది. అసలు వరూధినిని వర్ణించడం పెద్దనగారికే సాధ్యం!

అలాంటి అందగత్తె కోసం వెదికాను. అందుకే ప్రతి పెళ్ళి చూపులలోను అమ్మాయి కురుల నుంచి కాలిగోరు వరకు, చూపులతోనే కొలతలు వేస్తూ వెదుకుతూ వచ్చాను. అలా ... అన్వేషణలోనే సంవత్సరాలు గడిచిపోయాయి. అదేమిటోగాని, చాలామంది అమ్మాయిలకు ...కా ళ్ళనంటే జడే లేదు. అమ్మాయి సింహ మధ్య... అయితే విచ్చిన కలువపూవు వంటి ముఖారవిం...ం ఉండేది కాదు. అధరాలు సుధామకరందాల గ... ఉంటే నాసిక సంపెంగ మొగ్గను తలపించేది కా... శంఖం వంటి మెడగల చిన్నదాని నడుము ఐరా...తాన్ని గుర్తు తెచ్చేది.

అసలు నా దృష్టిలో అమ్మాయిలు ఎలా ఉండాలో తెలుసా? ప్రపంచ సుందరులకున్న కొలతలుండాలి. గజగమన లవ్వాలి. హంస నడకలతో కులుకులు చూపాలి. కాసారంలో కదలాడే మీనాలను తలపింపచేసే కన్నులుండాలి. పర్వతాలను మోస్తూ చిక్కి శల్యమైపోతున్న నడుముండాలి.

దొంగ...
శిరోజాల మధ్య
శిల్పం లాంటి రూపం
అమీషాని చూస్తే
ఎవరి మనసో
దోచిన దొంగలా లేదూ!
ఎవరి మనసో
అనుకోవడమెందుకు
ప్రేక్షకుల మనసే
అనుకుంటే పోలా!
-గీతాశ్రీనివాస్



అద్దాన్ని అనవసరమనిపించే చెక్కిలి, శంఖం వంటి గడ్డం, తమలపాకుల్లాటి పెదాలు, సంపెంగ వంటి నాసిక, నల్లటి త్రాచుపాము వంటి వేణీప్రవాహం, తన్మయత్వంతో చెప్పుకుపోతున్న గోపాలాన్ని ఆపి అడిగింది సత్య.

''అయితే అవన్నీ నాకున్నాయా మరి?'' గోపాలం గుండెలపై వాలి గారాలు పోతూ.

''ఖచ్చితంగా'' అంటూనే ఆమెకో సున్నితమైన చోట ఓ వేడి ముద్దు వడ్డించాడు గోపాలం.

''అంటే కాబోయే భార్యలో మీరు కోరుకున్నది అందం. అదీ లెక్కలతో, కొలతలతో కూడిన, ప్రబంధాలలో వర్ణించిన అందం. అంతేనా?''

''అంతేనా అంటే పూర్తిగా అంతే అని కాదనుకో. పెళ్ళి చూపుల్లో నువ్వు చేసిన టిఫిను తిన్నాను. ఆ తర్వాత మా అమ్మ నిన్ను కాఫీ తయారుచెయ్యమని అడిగితే నీవు ఒక్కతివే మా అమ్మతో కిచెన్‌లోకి పోయి తయారుచేసి తెచ్చిన కాఫీ తాగాను. అప్పుడు నీకు వంటా వార్పూ కూడా బాగానే వచ్చనీ తెలిసింది. కులుకులు పోయే వయ్యారాల నడకా నీ సొంతమని తెలిసింది. ఇక నీ అణకువ, వినయం సంగతి ముందుగానే ఎంక్వయిరీ చేసేశారు మా నాన్న. ఏ భర్తకైనా ఇంతకన్నా ఏం కావాలి చెప్పు? అపురూప సౌందర్యవతి అయినదీ? కడుపు నిండా తృప్తిగా భోజనం స్వయంగా వండి వడ్డించగలిగినదీ, అణకువ గలదీ అయిన భార్యకన్నా కావలసింది ఏముంటుంది?''

''అయితే మీరు నాలో చూసింది కేవలం అందమూ, అణకువా వంటగదిలో నేర్పూ అంతేనా?'' నవ్వుతూ అడిగింది సత్య.

కాసేపు ఆలోచించాడు గోపాలం. భార్య పదవికి తగిన ఆడపిల్లలో ఇంకా ఏం అర్హతలు ఉండాలా అని. ఏం తట్టినట్టు లేదు. అలా ఆలోచిస్తూనే భార్య ముఖంలోకి చూశాడు ప్రశ్నార్థకంగా.

సత్య సూటిగా చూసింది గోపాలం ముఖంలోకి:

''అంటే నా చదువు గురించీ, నా తెలివి గురించీ, నా మనసు గురించీ ఆలోచించలేదా మీరు?''


''అంటే నేను నీకు నచ్చలేదా?'' గాభరాగా అడిగాడు గోపాలం.

నవ్వింది సత్య. ''అలా అని నేననలేదు. భార్యను ఎంపిక చేసుకునేటప్పుడు ఆమె మనసు, చదువు, తెలివి గురించి తెలుసుకోవలసిన అవసరం లేదా? వాటిని పరిగణనలోకి తీసుకోనక్కరలేదా? అని మాత్రమే అడిగాను''

తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు గోపాలం. ఆ తర్వాత సత్య ముఖంలోకి చూచాడు వాటి అవసరం ఏముందీ అన్నట్లుగా.

''ఒక ఉదాహరణ వినండి. పెళ్ళి కొడుకును చూసేటప్పుడు అతని అందం గురించి ఆలోచించరు మరీ

అనాకారి అయితే తప్ప. అతని హోదా చూస్తారు. చదువు సంగతి తెలుసుకుంటారు. పై మెట్లు ఎక్కగలిగే తెలివి చూస్తారు. ఆ హోదా, చదువు, తెలివి ఆధారంగానే అతని విలువ లెక్కకడతారు. అదే భార్య కాదగిన ఆడదానిలో ఆ హోదా, చదువు, తెలివి ఎందుకు పరిగణనలోకి తీసుకోరు?''




''ఏమో'' అన్నాడు గోపాలం ముందు. ఆ తర్వాత మెల్లిగా అన్నాడు ''ఈ విషయంలో నేను మాత్రమే ఇలా ప్రవర్తించలేదే. ప్రతి సంవత్సరం అందాల సుందరుల పోటీలు జరుగుతున్నాయి. అక్కడా స్త్రీని లెక్కలతోనే లుస్తున్నారు. అంగాంగ విన్యాసాలతోనూ, వయ్యారం, కులుకుల నడక తోనూ మార్కులు వడ్డించారు. ఎప్పుడో చివరన పేరుకు మెదడుకు కొ మేత కల్పిస్తున్నారు. ఇక అణకువా, వినయం, భర్తను తృప్తిపరచడం ఆడవా కు అలంకారాలని పూర్వం నుంచి చెప్తూనే ఉన్నారు..''

ఆవేశంగా అడ్డుకుంది సత్య. ''ఇక ఆపండి అదంతా ట్రాష్! పురుషాధిక్య సమాజం ఆడదాని తెలివినీ సామర్థ్యాన్ని ణచి వేయడానికి ఆమె శ్రమను దోపిడీ చెయ్యడానికీ జరుపుతున్న కు . ఈనాడు అమ్మాయిలు చాలా.ఎదిగారు. అన్ని రంగాలలోను మగవారికి టుగా కొన్ని సందార్భలలో పైచేయిగానూ ఉంటున్నారు. అలా ఉంటూనే పటి సమాజాన్ని తీర్చిదిద్దుతున్నారు. అయినా అమ్మాయిల్నే ఇంకా అంద , అణకువ, వంటగది నేర్పు ఆధారంగానే కొలవటానికి సిగ్గుపడాలి. వారి తెలివికీ, మనసుకూ, సమర్థతకూ గుర్తింపు లభించకపోవడానికి కారణం ఈ పురుషాధిక్య సమాజపు అణచిత ధోరణే కదూ!''

నిజమే అన్పించింది గోపాలానికి. అప్రయత్నంగానే తల వాల్చుకున్నాడు. ''సారీ సత్యా'' అన్నాడు మనస్ఫూర్తిగా.

తనను తాను కంట్రోలు చేసుకుంది సత్య. చాలు. ఈ మనిషి మనసు కుళ్ళిపోలేదు. నిజాలను ఒప్పుకోగలడు. తప్పులను సరిదిద్దుకోగలడు. ఇలాంటి భర్త చాలు తనకు.

నవ్వింది సత్య. ''సారీ అండీ. మొదటి రాత్రి వాతావరణం అంతా మార్చేశాను కదూ! నేనూ చదువుకున్నాను. మంచి ఉద్యోగం చేస్తున్నాను. అన్నింటికీ మించి ఒక ఆధునిక యువతిగా భావాలు పెంచుకున్నాను. ఆ నా భావాలు పంచుకోవడానికి తగిన వరుడి కోసం ఎదురుచూశాను. అలాంటి నేను, మీరు నన్ను కేవలం అందం, అణకువ, వంటింటి నైపుణ్యం ఆధారంగానే కొలిచారని తెలుసుకోగానే చిరాకేసి ఇలా మాట్లాడాను. ఇక సరదా మూడ్‌లోకి వచ్చేద్దామా'' అంటూ చిలిపితనం ఉప్పొంగుతుండగా మగడి మీద వాలిపోయింది సత్య.

''అసలు నేనే నీకు సారీ చెప్పాలి. ఇప్పుడు నాకు నీ అందంతోపాటుగా నీ మనసూ తెలిసిపోయింది. ఎంతైనా భార్య 'కరణేషు మంత్రి' కదా అంటూ మనస్ఫూర్తిగా ఆమెను హృదయంలోకి పొదువుకున్నాడు గోపాలం. ☆


డా.కంభంపాటి స్వయం ప్రకాష్
ఎం.డి.(ఆయుర్వేద)
సెక్సాలజిస్ట్ & ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్
(అమెరికాలో ప్రొ.జాన్‌మనీ వద్ద శిక్షణ పొందారు)
ప్రతి బుధవారం
కేరాఫ్ కల్పాఫార్మా,41-3-23,కృష్ణలంక, బియ్యం కొట్ల బజార్ సెంటర్ వద్ద,విజయవాడ,
ఫోన్:521761 (ఉదయం 9 నుంచి రాత్రి 9గంటల వరకు)
హైదరాబాద్ క్లినిక్ + ఉత్తరాలు రాయాల్సిన చిరునామా:-
118-అమృతవిల్లే, యశోదాహాస్పటల్‌ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ,హైదరాబాద్-82 (గురు, శుక్ర,శని, ఆది,సోమ, మంగళ వారాలు)
ఫోన్: 3322884,3328854 సెల్:98490-29947
E-Mail: swayamk @ hd2.vsnl.net.in aducation@hotmail.com
Adwకేషన్ పుస్తకం వెల రూ.75/- మగవారిలో సంతానలేమి పుస్తకం వెల రూ.27/- విడుదలయ్యాయి. కావలసినవారు పై అడ్రసుకి M.O.చెయ్యండి.
డాక్టర్ గారి శీర్షికలు వార్త దిన పత్రిక ఆదివారం అనుబంధంలో 'నవీన కామసూత్ర', చిత్రం సినీ వార పత్రికలో 'స్వస్థ, సరాగాలులో 'దాంపత్య జీవనం' వస్తున్నాయి. పాఠకులూ,సలహాలు కావలసినవారు చదువగలరు.
హార్మోన్ పరీక్ష, రిజస్కాన్ పరీక్ష లభించును.

